AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.09/2024/SP/TS** **Date: 28-06-2024**

## భగవాన్ బాబావారి 99వ జన్మదినమును పురస్కరించుకొని

## 99 రోజుల దీక్షా సాధనలు

## (01-08-2024 నుండి 07-11-2024 వరకు)

ఆత్మీయ జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

ప్రతి సంవత్సరం స్వామివారి జన్మ దినోత్సవానికి ముందు నిత్య భజనలు, నిత్య నగరసంకీర్తనలతో కూడిన సాధన ఒక దీక్షగా అన్ని సమితి, భజన మండలులలో నిర్వహించుకోవడం అందరికీ తెలిసినదే. అదేవిధముగా ఈ సంవత్సరము ఆగస్ట్ 1 వ తేదీ నుండి నవంబర్ 7 వ తేదీ వరకు నిర్వహించదలచిన 99 రోజుల నిత్య దీక్షా సాధన అంశములు:

1. 21 సార్లు ఓంకారం
2. సుప్రభాతం
3. నగర సంకీర్తన
4. జ్యోతి ధ్యానం
5. లిఖిత నామ జపం (నాలుగు సంవత్సరముల నిత్య సాధన)
6. సాయంకాలం నిత్య భజనలు
7. స్వామివారు అందించిన నవసూత్రములను నిత్యము ఆచరణలో పెట్టుట.
8. ప్రతి రోజూ గాయత్రీ మంత్రము, సాయి గాయత్రీ మంత్రము కనీసం 27 సార్లు పఠించుట
9. ప్రతిరోజు రాత్రి నిదురించే ముందు అంతఃపరిశీలన చేసుకొని, గతం కంటే ఉన్నత ఆధ్యాత్మిక విలువలతో ఆచరణాత్మక జీవితం గడుపునట్లు అనుగ్రహించమని స్వామివారిని ప్రార్థించుట.

అన్ని సమితి మరియు భజన మండలులలోని భక్తులు, సాధకులు ఈ నిత్యసాధన నిర్వహించేలా జిల్లా/కార్యనిర్వాహక అధ్యక్షులు, జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్తలు ప్రోత్సహించాలని మనవి.

**దీక్షలలో, పై విషయములతో పాటు, అనుసరించవలసిన ముఖ్య అంశములు :**

1. రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఒకేసారి అనగా, ఆగస్ట్ 1వ తేదీ గురువారం ఉదయం **5** గంటలకు **21**సార్లు ఓంకారం, సుప్రభాతం, నగరసంకీర్తనతో కార్యక్రమాన్ని ప్రారంభిద్దాం. **2024** నవంబర్ **7**వ తేదీ గురువారము నాడు సాయంకాలము భజనతో ముగిద్దాం.
2. శ్రీవారి శతజయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న ఈ తరుణంలో, **99** రోజుల దీక్షా సాధనలను తప్పకుండా అన్ని సమితిలలో నిర్వహించడమే గాక అన్ని భజనమండలీ లలో కూడా నిర్వహించవలెను.
3. భజన చివరలో స్వామివారి దివ్యగళములో భజన వినిపించవలెను.
4. ప్రతి భజన అనంతరము సనాతన సారథి/స్వామివారి సాహిత్యము నుండి శ్రీవారి దివ్య బోధలను ఐదు నిమిషములకు మించకుండా వినిపించవలెను.
5. సమయానుగుణంగా, ముందస్తు ప్రణాళికతో, ప్రత్యేకసత్సంగము నిర్వహించుకొనవచ్చును.
6. భజన అనంతరం విభూతి ప్రసాదమే మేలు.
7. ప్రతి వారము అన్ని సమితిలలో బాలవికాస్ కార్యక్రమమును విధిగా నిర్వహించవలెను.
8. ప్రతిసమితి నారాయణసేవ కార్యక్రమములో ఎక్కువ మందిని ప్రోత్సహించి భాగస్వాములను చేయవలెను. అనగా ప్రతి సమితిలో భజన, నగరసంకీర్తన, బాలవికాస్, నారాయణసేవ మరియు సత్సంగం అను ఐదు మౌలిక అంశములు విధిగా అమలు అగునట్లు శ్రద్ధ వహించవలెను.
9. సమితి కన్వీనరు బాధ్యత వహించి, శ్రీ సత్యసాయి ప్రేమతరు కార్యక్రమంలో భాగంగా, ప్రతిరోజూ ఉదయం నగరసంకీర్తన అనంతరము లేదా సాయంకాలం భజన అనంతరము కనీసం ఒక మొక్కను నగరసంకీర్తన లేదా భజన నిర్వహించే ఇంటి పరిసరాలలో నాటవలెను. సమితిలో నిర్వహింపబడు అన్ని కార్యక్రమములపై నూతన గృహములలో అవగాహన కలిగించవలెను.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్